

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 25, మార్చి 2024 | 8 పేజీలు

రాష్ట్రాన్ని మాఫియా ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్ : తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి కడప జిల్లా పర్యటన 25వ తేదీకి బదులు 28వ తేదీకి వాయిదా పడిందని, ఆరోజు (28-3-2024) సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో పెద్ద దర్గా సమీపంలో అమీన్ ఫంక్షన్ ప్యాలెస్‌లో సాయంత్రం 6 గంటలకు ఏర్పాటుచేసిన (ఇఫ్తియార్ దావత్) ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం మాఫియా రాజ్యమైందని.. ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, మైనింగ్ మాఫియా, ఎర్రచందనం మాఫియా, ఎర్రమట్టి మాఫియా, సబ్సిడీ బియ్యం మాఫియా, గంజాయి మాఫియా, డ్రగ్స్ మాఫియా ఈ విధంగా రాష్ట్రం మాఫియాంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం మధ్యాంధ్రప్రదేశ్ గా,

-2లో

ఆదర్శ వివాహాలను అభినందించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : కులాంతర, మతాంతర వివాహాల ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. ఈశ్వరయ్య అన్నారు. కడప నగరం సియాన్‌పురం బాల జోజి, వాడాల పరిమళమ్మ కుమారుడు సందీప్ కుమార్, విజయనగరం జిల్లాలో విజయనగరం టౌన్ మహలక్ష్మి నగర్ ఉప్పాడ సింహాచలం, ఉప్పాడ కళ్యాణి కుమార్తె చాందిని గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకొని వివాహం చేసుకోవాలని పెద్దల దృష్టికి తీసుకురావడంతో అబ్బాయి తల్లిదండ్రులు వీరి వివాహము జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ. ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి వెంకటశివ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. వేణుగోపాల్, కేసి.బాదుల్లాను ఆశ్రయించడంతో ఆదివారం సాయంత్రం హోచిమిన్ భవన్ యందు ఆదర్శ వివాహం జరిపించడం జరిగింది. సమాజంలో మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ ఇలాంటి ఆర్భాటాలు లేని ఆదర్శ వివాహాలు చేసుకున్న జంటలను ఆదరించి అభినందించాలి. అలాగే మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా ఇలాంటి వివాహాలు చేసుకున్న జంటలను ప్రత్యేకంగా అభినందించి, ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలి. మన దేశంలో కుల మతాంతర వివాహాలు పెద్ద సంఖ్యలో జరగాలన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన కులనిర్మూలనలో కులాంతర వివాహాలు ఒక భాగమని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభీష్టాలను గౌరవించాలని చెప్పారు. సాంప్రదాయా లు, ఆచారాల పేరుతో పిల్లల

-5లో

మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం: టీడీపీ

కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: నియోజకవర్గ కేంద్రంలోని ఒంటిమిట్ట మండలం, మాధవరం-1 గ్రామపంచాయతీలో చేనేత కుటుంబానికి చెందిన నిరుపేద కుటుంబం అధికార వైసిపి భూదాహానికి బలైన పాల సుబ్బారావు కుటుంబాన్ని, తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబాన్ని ఫోన్ లైన్ లో పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చారు.వైసీపీ అరాచకాలు,భూకబ్జాలతో ఒక నిరుపేద కుటుంబాన్ని బలి తీసుకున్నారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు, జనసేన నాయకులు దినేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.అంతేకాకుండా మృతుడు పాల సుబ్బారావు మృతిపై అనుమానాలు ఉన్నాయని, వైసిపి నాయకులు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని పోలీసులను నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.వైసిపి నాయకులు మాట్లాడుతూ గతంలోనే కట్టా శ్రావణి పేరుతో 2017 లోనే వారికి ఖాతాలో ఆన్లైన్ అయిందని అవాస్తవాలు చెబుతున్నారని,కానీ కట్టా శ్రావణి పేరుతో ఆన్లైన్ చేస్తే 2018 నుండి పీఎం కిసాన్ యోజన పథకం కింద 2020 సంవత్సరం వరకు పాల సుబ్బారావు పేరుతో కేంద్రపథకంలో నుంచి నిధులు ఎలా మంజూరయ్యాయో సమాధానం చెప్పాలని వైసిపి నాయకులను ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రెచ్చిపోతున్న

భూ మాఫియా

- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి
- అక్రమాలకు పాల్పడిన రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

:ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య

వార్త మెయిన్‌లో

దళితుల టికెట్లపై అగ్రవర్ణాలదే పెత్తనం.!

కోట్లు పలుకుతున్న కోడూరు ఎమ్మెల్యే టికెట్టు

విశాలాంధ్ర -రైల్వే కోడూరు: దళిత నియోజకవర్గాల్లో దొరలు, టికెట్ల ధరలు బాగానే పలికిస్తున్నట్లు తెలుస్తుంది. ఎస్సీ నియోజకవర్గమైన రైల్వే కోడూరు నియోజకవర్గంలో పార్టీ టికెట్ల రేట్లకు రెక్కలు వచ్చినట్లు తెలుస్తుంది. దీనికి తోడు ఇరు పార్టీలలో ఆశావహులు అధికంగా పెరిగిపోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఆయా పార్టీల అధిష్టానాలు, ఓ స్థాయి నాయకులు టికెట్లకు మంచి ధరలే పెట్టినట్లు తెలుస్తుంది. కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గం 1951 నుంచి ఎస్సీకి రిజర్వ్ చేయబడింది. నాటి నుంచి పార్టీలు సామర్థ్యం కలిగిన పాలకులను ఎన్నుకోవాలని యోజనతో అధిష్టానాలు అలాంటి వారి కోసం ఆ కులాలలో దివిటీలు పెట్టి వెతికి అభ్యర్థులను రంగంలోకి దింపేవారు. అయితే ఈ రాజకీయం రాను రాను రైల్వే కోడూరు నియోజక వర్గం లో బాగా ధరలను పలికిస్తున్నట్లు తెలుస్తుంది. 1999నుంచి 2009 వరకు కోడూరు నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి అయినా టికెట్టును ఆశిస్తే వారి నుంచి రెండు లక్షలు మొదలుకొని వారి స్తోమత ,సత్తానుబట్టి ఇరు పార్టీల నాయకులు నియోజకవర్గ స్థాయిలో అధిష్టానాలకు తెలియకుండా పది లక్షల వరకు అభ్యర్థుల నుంచి తీసుకుని ఎన్నికల బరిలో నిలిపేందుకు అలాంటి వారికి స్థానిక నియోజకవర్గ నాయకులు టికెట్టు

తెప్పించుకోవడం జరుగుతుండేది. 2009 నుంచి 2019 వరకు ఈ టికెట్ల ధరలో లక్షలను దాటి కోట్లు పలికే పరిస్థితి వచ్చినట్లు తెలుస్తుంది. ఇదే టికెట్లు 2024 వచ్చేసరికి ఆశావహులు పదుల సంఖ్యలోనే అన్ని పార్టీలకు పోటీలు పడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని గతంలో అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో పార్టీ ఫండ్ కింద ఎన్నికలకు ఆయా పార్టీల అధిష్టానాలు అభ్యర్థులకు అందజేసేది. ఎస్సీ నియోజకవర్గాలకైతే మంచి అభ్యర్థిని ఎన్నుకుని పూర్తిస్థాయిలో ఎన్నికల ఖర్చును ఆయా పార్టీలే భరించేటివి. అయితే 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు టికెట్ కావాలంటే ఏ పార్టీ వారైనా 25 నుంచి 50 కోట్ల వరకు ఖర్చు పెట్టుకునే అభ్యర్థి కావాలని స్థానికంగా నియోజకవర్గాలను ఏలే ఇన్చార్జి నాయకులు రేట్లు పెట్టి, అభ్యర్థిత్వలను కోరుతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఓ పార్టీకి చెందిన అభ్యర్థి ఇప్పటికే 25 కోట్లు అడ్వాన్స్ రూపంలో టికెట్టును కేటాయించేందుకు పలుకుబడి ఉన్న నాయకునికి అందజేసి ,ఎన్నికల ఖర్చు ఎన్ని కోట్లయినా సరే ,తానే పెట్టుకుని రంగంలోకి దిగి, రాజకీయ ఫైర్విలో ప్రచార రూపంలో చేస్తున్నట్లు తెలుస్తుంది .ఇదిలా ఉంటే జనసేన, టిడిపి పొత్తుతో రైల్వేకోడూరు నియోజకవర్గం లో అభ్యర్థిని ఖరారు చేసేందుకు నాయకుల మధ్య అసంతృప్తి బాగానే పచ్చి గడ్డి వేస్తే బగ్గుమనేటట్లు ఉన్నట్లు తెలుస్తుంది .దీనికి తోడు గత ఐదేళ్ల టికెట్లు ఆశించి పార్టీల కోసం తిరుగుతున్న ఆశావహులు టికెట్లు దక్కక ,కోట్ల రూపాయలు పెట్టి కొనలేక, అదృశ్యం కావలసి వస్తున్నట్లు తెలుస్తుంది. దీన్ని ఆసరాగా తీసుకుని నియోజకవర్గం లోని నాయకులు ధన బలంతో, తాము కోరిన వారికే టికెట్లు ఇస్తే ,ఎన్ని కోట్లయినా ఖర్చుపెట్టి అభ్యర్థులను గెలుపు కోసం పైరవీలు చేస్తామని, బడా నాయకులు పొత్తులను పెట్టుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం

-2లో

28నుంచి పాలిసెట్, ఏపీఆర్జేసీ ప్రవేశానికి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 28వ తేదీ నుంచి పాలిసెట్, ఏపీఆర్జేసీ ప్రవేశాల కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉపాధ్యాయ బృందం సభ్యులు, స్నేహితఅమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆ మేరకు పట్టణంలో ఆదివారం ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల లో 10 వ తరగతి పరీక్షలు రాసి ఉన్నత చదువుల కోసం ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాలీసెట్, ఏపి ఆర్ జేసీ ప్రవేశాలకు గత 14 సంవత్సరాలు గా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభంకానున్నట్లు వారు వెల్లడించారు.. అందుకు సంబందించిన కరపత్రాలను ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఎస్ వి సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, శ్రీదేవి, సుబ్బిరెడ్డి మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు విడుదల చేశారు .కావున ఆసక్తి గల గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సతీష్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన నాయకులు

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం నారేపల్లి గ్రామంలో టీడీపీ కి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గ్రామంలోని కొంత మంది వైసీపీ నాయకులు ఆదివారం శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారిని సతీష్‌రెడ్డి కండువాకప్పి సాదారంగా ఆహ్వానించారు. గ్రామం లో సతీష్‌రెడ్డి అనుచర వర్గం ఉంది. చాలా కాలం పాటు సతీష్‌రెడ్డి వెన్నంటి ఉంటూ టీడీపీ కోసం అంకితభావంతో సేవలందించారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తరబడి టీడీపీకి సేవలందిం చానన్నారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంత రైతుల కోసం కృష్ణా జలాలు రప్పించేందుకు విశేష కృషి చేశానన్నారు. కృష్ణాజలాలు తెప్పించే వరకు తాను గడ్డం తీయబోనని శపథం కూడా చేశానన్నా రు. దైవసంకల్పంతో కృష్ణాజలాలు పులివెందుల ప్రాంతానికి చేరడంతో శపథం నెరవేర్చుకున్నానన్నారు. అయితే టీడీపీ తన గురించి పట్టించుకోని కారణంగా తాను అన్ని విధాలా ఆలోచించి అనుచరుల అభిప్రాయం మేరకు వైసీపీలో చేరానని తెలిపారు. వైసీపీలో చేరిన వారిలో సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, సుంకిరెడ్డి మురళీ మోహన్‌రెడ్డి, సుంకిరెడ్డి శివగంగిరెడ్డి, వెంకట కృష్ణారెడ్డిలతో పాటు 20కుటుంబాలు ఉన్నాయి. సతీష్‌రెడ్డి నేతృత్వంలో వైసీప విజయం కోసం తామందరం కృషి చేస్తామని వారు వెల్లడించారు.

...మాఫియా ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్

(మొదటి పేజీ తరువాయి) జూదాంధ్రప్రదేశ్గా, డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మారయన్నారు. ఒకప్పుడు ఉత్తరాంధ్ర లోని అరకు ప్రాంతం టీ తోటలకు ప్రత్యేకత కలిగి ఉండేదని కానీ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గంజాయి కి దేశంలోనే పేరుగాంచిన ప్రదేశంగా మారిందన్నారు .గంజాయి వాడకం రాష్ట్రంలో ఏ స్థాయికి వచ్చిందంటే ఒకప్పుడు పెద్దలు మాత్రమే వాడే గంజాయిని ప్రస్తుతం హై స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు కూడా విపరీతంగా వాడుతున్నారన్నారు. ల్యాండ్ మాఫియా ఏ స్థాయికి చేరిందంటే వైకాపా నాయకుల భూ దాహానికి వైయస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు సుబ్బారావు ఆయన భార్య పద్మావతి, ఆయన కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడ్డారు. వైకాపా నాయకులకు తోడు అవినీతి రెవెన్యూ అధికారులు చర్యల వలన ఒక నిండు కుటుంబం బలైపోయింది. కాబట్టి ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి బిజెపి బానిస పార్టీలైన టిడిపి వైకాపా జనసేనలను రాబోవు ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని తులసి రెడ్డి విలేకరుల సమావేశంలో కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆసిఫ్ అలీ ఖాన్, మోపూరు వెంకటరమణారెడ్డి, కొత్తపల్లి మల్లికార్జున రెడ్డి, మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మహబూబ్ బాషా(మాస్), బాలం సుబ్బరాయుడు, సయ్యద్ గౌస్ పీర్, హరిప్రసాద్, వేమా నాగరాజు, సమీరా, అమర్, ఉత్తన్న,వినయ్ పాల్గొన్నారు.

వికలాంగులకు అన్యాయం జరిగితే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - బద్వేలు : వికలాంగులకు న్యాయం జరిగేంతవరకు పోరాడతామంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ పీర్. ఏపీ దళిత చైతన్య పోరం రాష్ట్ర అధ్యక్షులు సొద్దలపెంచలయ్య. పూలే అంబేద్కర్ రాజ్యాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు ముళ్లపాటి పిచ్చయ్య. సీరియల్ దళిత నాయకులు అంబేద్కర్ భవన అధ్యక్షులు బండిజకరయ్య. దళిత సీనియర్ నాయకులు కేశవ. ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు. వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో దాదాపు 2000 కుటుంబాలు వికలాంగులు ఉన్నారని ఏ ప్రభుత్వం అయినా వికలాంగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆలోచన చేయలేదని వారి స్థితిగతులను ఆర్థిక పరిస్థితులను ఎవరు పట్టించుకోనటువంటి నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారిని అర్థం చేసుకొని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దశలవారీగా అనేక పోరాటాలు నిర్వహించినప్పటికీ అధికారులు పట్టించుకోక పోగా వికలాంగులు ఇసుకత్తి వేసారి ఎక్కడైతే ప్రభుత్వ స్థలం ఉందో అక్కడ వారు గుడిసెలు వేసుకొని నివాసం ఉన్న నేపథ్యంలో వారిపైన వికలాంగులన్న ఇంకిత జ్ఞానం లేని అధికారులు విద్యాసంస్థ నేతలు అధికార పార్టీ నాయకులు వారి పైన దాడి చేయడానికి ఖండిస్తున్నామని బద్వేల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు కోట్లాది రూపాయలు విలువైన స్థలాలను కబ్జా చేస్తున్న స్థానిక ఆర్డిఓ వెంకటరమణ గారు వారిని ఏమీ అనలేక ప్రభుత్వ స్థలాలను వెనక్కి తీసుకోలేని నిస్సహాయుడు వికలాంగుల పైన దాడి చేయడం ఏంటని వారు వాపోయారు. ఇప్పటికైనా వికలాంగులకు న్యాయం చేయాలని లేని పక్షంలో వికలాంగులకు మద్దతుగా బద్వేల్ పట్టణంలో ఉన్న దళిత సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వడమే కాకుండా అవసరమైతే ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో...సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ. ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ. యువజన నాయకులు అనిల్ భరత్ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి విజయమ్మ నాయకులు సలోమి కుమారి, వికలాంగుల సంఘం నాయకులు మౌలాలి కదిరుల్ల దాదాపు 50 మంది ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులను బలిగొన్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.!

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామంలో రెవిన్యూ అధికారులు చేసిన తప్పిదాల వల్ల నిండు రైతు కుటుంబం బలి కారకులైన ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తక్షణం తొలగించాలని లేకపోతే అన్నమయ్య జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి రంగారెడ్డి శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణంలోని సిపిఐ పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రం లో అధికార పార్టీ నాయకులు అధికారులను ప్రలోభా లకు లొంగదీసుకుని రైతుల విలువైన భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారని వారు ఆరోపించారు. చాలాచోట్ల రైతులు అనుభవించుకుం టున్న పొలాలను రెవెన్యూ రికార్డుల్లో ఆన్లైన్లో ఇతరుల పేర్లు ఉండడం వాటిని తొలగించడానికి తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రదక్షణలు చేస్తున్నారని అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని వారు ఆరోపించారు. అధికారుల తప్పిదాల వల్ల నిండు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇలాంటి ధారణ సంఘటన జరగడం ఆయన పాలనకు అద్దం పడుతుందన్నారు.రైతు కుటుంబాల పట్ల రైతుల పట్ల అధికార పార్టీ ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకోవడం వారి సమస్యలు పరిష్కరించడం వల్ల విఫలమయ్యారని విమర్శించా రు. చనిపోయిన రైతు కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని రంగారెడ్డి, శ్రీకృష్ణదేవరాయ ప్రభుత్వాన్ని కోరారు. వారి మరణాలపై పోలీసులు ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు చేపట్టి బాధ్యులైన అధికారులను ఉద్యోగాల నుంచి తొలగించి పోలీస్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేను సత్కరించిన జయప్రకాష్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని ఊటుకూరు జయప్రకాష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. 32వ వార్డులో ప్రచారంలో భాగంగా వార్డులోని ఊటుకూరు జయ ప్రకాష్ స్వగృహం చేరుకోగ జయప్రకాష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాచమల్లుకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఊటుకూరు జయ ప్రకాష్ ఎమ్మెల్యే రాచమల్లును శాలువాతో సత్కరించారు.

.. అగ్రవర్ణాలదే పెత్తనం

(మొదటి పేజీ తరువాయి) పలుకుతున్న కోట్ల రూపాయల టికెట్లు రేట్లు చూస్తుంటే ప్రజాపాలన నిలువునా కూని అవుతున్నట్లే కనబడుతుంది. ప్రజా ప్రతినిధిని నియోజకవర్గంలోని ప్రజల పాలన కోసం ఎన్నుకోవాలన్నది రాజ్యాంగం. అయితే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దళిత నియోజకవర్గం లోని దళితులకు కేటాయించిన టికెట్లని అగ్రవర్ణాలకు చెందిన ఇంచార్జీలు కోట్ల రూపాయలకు విక్రయించడం ,ప్రజలకు తెలియని వ్యక్తులను బరిలోకి దించడం, చూస్తుంటే ప్రజా పాలన కోసం పాలకులు రావడంలేదనే ఆలోచనలు కళ్ళ ఎదుట కనబడుతున్నాయి. ఇన్ని కోట్లు పెట్టి వచ్చిన ప్రజలకు తెలియని ప్రజాప్రతినిధులు దొడ్డి దారిన అక్రమ సంపాదనకే వారి పాలనాంతకాలం అక్రమాల కోసం ఆరాటపడతారే తప్ప ప్రజా పాలన కోసం ఏమాత్రం సుముకుత చుపరనే తెలుస్తుంది. దళిత నియోజక వర్గం లో కూడా అగ్ర నాయకుల ఆధిపత్యమే చలామణి అవుతూ, రాజ్యాంగాన్ని ఖూనీ చేసి, రాజరిక రాజకీయం కోసం పెత్తందారులు దళిత కులాలకు చెందిన తొత్తులుగా ఉండే అభ్యర్థులను ఎన్నికల్లో దించి ,చట్ట సభలను కూడా తమ చెప్పు చేతల్లేకి తీసుకునేందుకు పెత్తందారులు చేస్తున్న అక్రమ ఆధిపత్యాలు రైల్వే కోడూరు నియోజకవర్గం లో ప్రజలకు యదార్థంగా కనబడుతున్నాయి అనడంలో ఏ మాత్రం సంకోచం లేదనే చెప్పవచ్చు. ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులను మభ్యపెట్టి టికెట్లు ఇప్పిస్తామని ఆ పార్టీల్లోనే చోటామోటా నాయకులు బ్రోకర్లుగా మారి ఆశావాహుల నుంచి బాగానే దండుకున్నట్లు కూడా ఆరోపణలు వినబడుతున్నాయి.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మాట తప్పిన సీఎం

విశాలాంధ్ర-మదనపల్లి : కాంట్రాక్టు ఉద్యోగు లను రెగ్యులరైజ్ చేసే విషయంలో మాట తప్పాడు -మడమ తిప్పాడు ఏఐటి యుసి పట్టణ కార్యదర్శి మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి అనర్హులు అయితే ఎందుకు వాళ్ళ చేత పనులు చేయిస్తున్నారన్నారు. ప్రజలకు ఎందుకు సర్వీసులు చేయాలని కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి వారికి అన్ని అర్హతలు ఉన్నాయి, రెగ్యులరైజ్ చేయకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి వారిని మోసం చేశారని తక్షణమే వాళ్లకు న్యాయం చేసి ఆదుకోవాలని లేనే పక్షంలో ఉద్యమం చేపడతామన్నారు.

నియోజకవర్గ సమస్యలపై నివేదిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో గల సమస్యలపై ఆదివారం జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ నివేదిక సమర్పించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న జగదీష్ ఈ మేరకు సమస్యలపై వినతి చేశారు. నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అభివృద్ధి కుంటుపడిందని వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని గుర్తుచేశారు. సమస్యలను సావధానంగా ఆలకించిన నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే వాటి పరిష్కారానికి చర్యలు తప్పక తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు జగదీష్ తెలిపారు.

టీబీ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-రాజంపేట : అంతర్జాతీయ టీబీ దినోత్సవం సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మోహన్ రావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ చెన్న కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రాజంపేట ఏరియా ఆసుపత్రి నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి టిబి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మోహన్ రావు మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం విశేష వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిబి వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ అశ్విని చంద్ర, స్నేహలత, అశోక్, టీబి సూపర్వైజర్ జయప్రకాష్, సిద్ధి రామయ్య, ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణ స్కూలులో ముందస్తు హోలీ సంబరాలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని బోస్‌నగర్ నందు నారాయణ స్కూల్ లో ఘనంగా హోలీ పండుగ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఖాదర వల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా ఒకరి మీద మరొకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏజీఎం శంకర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అన్ని పండుగలు కన్నా హోలీ పండుగ చాలా పవిత్రమైన దని అందరూ ఈ పండు గను ఐకమత్యంతో జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఖాదరవల్లి మాట్లాడుతూ హోలీ అంటే అగ్ని అగ్నితో పునీతమైనది అని ఆయన అన్నారు. ఈ పండుగ చివరి మాసమైన పాల్గునమాసంలో పౌర్ణమి రోజు వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువరాజ్ వైస్ ప్రిన్సిపాల్ సుగుణ, వేణి, నందిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టా సమక్షంలో పలు కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని బి.చౌదరవారి పల్లెలో, ఎస్సీ కాలనీలో మరో కొంతమంది, ఓసీ కాలనీకి చెందిన కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. పుట్టా వారికి పార్టీ కండువాను వేసి సాదారం గా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు లెక్కల రామసుబ్బారెడ్డి వారి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనను చూసి గ్రామాల్లో ప్రజలు టీడీపీలో చేరడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. గతంలోనే తాను గ్రామాలలో సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రజలందరు ఆదరించి ఎమ్మెల్యేగా తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్‌నాయ కులు మిల్లు శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ డీలర్ రామచంద్రుడు, సుబ్బ కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సిద్ధార్థ, సునీల్‌కుమార్ రెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామిరెడ్డి, శేశారెడ్డి, పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు పవిత్ర వారం గుడ్‌ఫ్రైడే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : క్రైస్తవులకు అత్యం త పవిత్ర వారం గుడ్ ఫ్రైడే వారం అని, సెయింట్ జాన్ చర్చి మాసాపేట విచారణ గురువులు రెవ ఫాదర్ గుడిమే దేవ సహాయం తెలిపారు. మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని మాసాపేట చర్చి నందు ఘనంగా మట్టల ఆదివారం పండుగను నిర్వహించామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శుభ శుక్రవారం అంతయు పవిత్ర వారమని అందులోని మొదటి రోజు ఆదివారం మాని కొమ్మల ఆదివారంగా, శ్రమల ప్రారంభ ఆదివారంగా కొనియాడు తారని, అందులో భాగంగానే మానికొమ్మలను చేత పట్టుకొని పురవీధులకుండా క్రీస్తు రాజుకు జేజేలు పలుకుతూ క్రీస్తు ప్రభువును, క్రీస్తు రాజుగా ఎరుషలేము ప్రజలు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నేటి నుంచి శుభ శుక్రవారం వరకు రెట్టింపు విశ్వాసంతో నడుచుకోవాలని ఆయన తెలిపారు. ఈ వారం అంతా పవిత్ర సాంగాలు పెద్ద బెస్తవారం శిష్యుల పాదములు కడుగుట, కడరాత్రి భోజన సాంగము, అర్ధరాత్రి 12 గంటల వరకు పరిశుద్ధ ఆరాధన నిర్వహించబడును. శుభ శుక్రవారము లోక రక్షకుడైన ఏసుక్రీస్తు నీ కోసం సిలువలో ప్రాణాన్ని ధారపోసిన 14 ఘట్టాలను సిలువ మార్గం, సిలువపై క్రీస్తు ప్రభువు పలికిన ఏడు మాటలు, అటు తరువాత సిలువ పాటుల చరిత్ర సాన్యము నిర్వహించబడును. పవిత్ర శనివారం అర్ధరాత్రి దివ్య బలి పూజ, ఆదివారము, క్రీస్తు ప్రభువు పునరుత్థాన మహోత్సవ పండుగను ఘనంగా కొనియాడ పడుతుందని నగరంలోని క్రైస్తవ విశ్వాసులు పవిత్ర వారంలో జరుగు అన్ని కార్యక్రమాలలో విరివిగా పాల్గొని క్రీస్తు ప్రభువు పునరుత్థాన దీవెనలు పొందుకోవాలని ఆయన ఆహ్వానించారు.

సీఎం బస్సుయాత్రను జయప్రదం చేయండి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పిలుపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఇడుపులపాయ నుండి ప్రారంభమయ్యే బస్సు యాత్ర ప్రొద్దుటూరుకు చేరుకుంటుందని ఈ బస్సుయాత్రను జయప్రదం చేయాలని బ్రహ్మంగారి మఠం నాయకులకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మైదుకూరులోని పార్టీ కార్యాలయంలో బి.మఠం నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో పాటు ఆయన చేసిన మేలును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి జరగబోయే ఎన్నికలలో వైసీపీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నా రు. త్వరలో బ్రహ్మంగారి మఠం మండలంలో ఉన్న ముడమాల పంచాయతీ నుండి ప్రచారాన్ని ప్రారంభి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, సోమిరెడ్డిపల్లె సహకార బ్యాంక్ చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం, సర్పంచులు, ఎంపీటీసీలు. బూత్ కన్వీనర్లు, గృహసా రథులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీబీని అంతం చేద్దాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 2025 నాటికి టీబీని అంతం చేసే దిశగా ముందుకెళ్తున్నామని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవిబాబు అన్నారు ఆదివారం స్థానిక రిమ్స్ మెడికల్ కాలేజ్ నందు జరిగిన ప్రపంచ క్షయ దినోత్సవం-2024 ఆయన మాట్లాడారు. మొదటగా స్థానిక కడప మున్సిపల్ ఆఫీస్ నుండి ర్యాలీగా మహావీర్ సర్కిల్ కు చేరుకొని అక్కడ మానవహారం నిర్వహించి ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిని అంతమొందించుటకు వారి యొక్క బాధ్యతగా పరిగణించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ ఎ.మహేశ్వర కుమార్ జిల్లా ఇమినేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ పూర్వకాలంలో క్షయ వ్యాధి వస్తే మరణం తప్పదని అనుకుండేవాళ్లు, క్షయ వ్యాధిగ్రస్తులను ఇంటికి దూరంగా మనుషు లకు దూరంగా అలా కాకుండా కొంతమందిని ఆరోగ్యవ రం మదనపల్లిలో ఉంచి వారికి వైద్యం ఇప్పించి, వ్యాధి పూర్తి తగ్గిన తర్వాత ఇంటికి తీసుకొని వచ్చే వాళ్ళు, అన్నారు ఇప్పుడు అలా కాకుండా అధునాతన మైన పరీక్ష యంత్రాలు మంచి శక్తివంతమైన మం దులు ఉన్నాయన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చేటటువంటి పోషణ యోజన పథకం నెలకు 500 రూపాయలు చొప్పున వారి వ్యక్తిగత ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు . డాక్టర్ జీవి రమాదేవి రిమ్స్ జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటువ్యాధిని దీనిని త్వరగా గుర్తించి గుర్తించిన ప్రతి ఒక్కరికి సరైన టైంలో మందులు పెట్టి వారిని సక్రమమైన పద్ధతిలో ఫాలో చేసిన ఎడల, అలాగే వాళ్ల కుటుంబంలో ఉన్న వ్యక్తులకు కూడా గల్ల పరీక్షలు చేసి వారి ద్వారా మిగతా వ్యక్తులకు పోకుండా చూసినట్లయితే ఈ వ్యాధిని కొంతవరకు తగ్గించవచ్చునని తెలిపారు. డాక్టర్ వి. నూకరాజు ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని అంతమొందించడానికి ఒక లక్ష్యంతో ను అలాగే ఒక విజన్ తోను ముందుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కృష్ణ, డాక్టర్ విక్టర్ మనోహర్, ప్రవీణ్ కుమార్,జిల్లా క్షయ నియంత్రణ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది, నర్సింగ్ కాలేజీల సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ కుటుంబ సభ్యులకే ఆర్యవైశ్యుల మద్దతు

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ కుటుంబ సభ్యులకే ఆర్యవైశ్యుల మద్దతు ఉంటుందని రెండో వార్డు కౌన్సిలర్ మిట్టా గంగాలక్ష్మి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు వైఎస్ కుటుంబ సభ్యులు ఏమీచేయలేదని టీడీపీ నాయ కుడు తూగుట్ల మధుసూదన్‌రెడ్డి పత్రికాపరంగా ఆరోపించడం అవాస్తవమన్నారు. పైగా కౌన్సిలర్, దేవస్థానం చైర్మెన్ పదవులు ఇవ్వలేదని తూగుట్ల మధు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఆర్యవైశ్యులకు ఎంతో మేలు జరిగిందన్నారు. అర్హులైన ఆర్యవైశ్యులందరికీ సీఎం జగన్ అమలు చేసిన అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయన్నారు. అలాగే దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పేద ఆర్యవైశ్యులకు 130 ఇల్లు కట్టించారన్నారు. ఎక్కడా లేనివిధంగా ఆర్యవైశ్యులకు ఇల్లు కట్టించి ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. వెంకటేశ్వర స్వామి గుడి వెనకాల ఉన్న సులభ కాంప్లెక్స్ ను తొలగించినట్లు టిడిపి నాయకుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశంలో ఆరోపించారన్నారు. అయితే ఆనాడు హిందూ పరిషత్ పోరాడితేనే ఆనాడు సులభ కాంప్లెక్స్ తొలగించారన్నారు. పులివెందులలో వైయస్ కుటుంబీకులు ఆర్యవైశ్యులను సొంత బిడ్డల్లాగా చూసుకుంటున్నారని తెలిపారు. పదవుల విషయాని కొస్తే పులివెందులలో రెండో వార్డు కౌన్సిలర్ ఆర్యవైశ్య మహిళలకు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. ఒక పులివెందులలోనే కాదు రాష్ట్రమంతా ఆర్యవైశ్యులకు ఎన్నో ముఖ్యమైన పదవులు లభించాయన్నారు. పులివెందులలో ఆర్యవైశ్యులకు టిడిపి ప్రభుత్వము చేసింది ఏమీ లేదని.. మాకు మద్దతు ఇవ్వమంటే ఎలా ఇస్తామనుకున్నారని ప్రశ్నించారు. కావున సూర్యచంద్రులు ఉన్నంత వరకు వైఎస్ కుటుంబ సభ్యులకే ఆర్యవైశ్యుల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ కుటుంబ సభ్యుల ను గెలిపించేందుకు ఆర్యవైశ్యులు పూర్తి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. విలేకరులతో సమావేశంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

కువైట్‌లో బి.మఠం మండల వాసి మృతి



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం లోని గుండాపురం గ్రామానికి చెందిన బిజి వేముల రామచంద్రారెడ్డి(47) కువైట్‌లో ప్రమాదవశాత్తు భవనంపై నుండి క్రిందపడి మృతిచెందాడు. అతను బతుకు దెరువుకోసం 2023 అక్టోబర్ నెలల కువైట్‌కు వెల్లాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 16వ తేదిన భవణ నిర్మాణ పని చేస్తుండగా పై అంతస్తు నుండి కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అప్పటి నుండి అక్కడే చికిత్స పొందుతూ ఈనెల 21వ తేదిన చికిత్స పొందుతూ అక్కడ హాస్పిటల్‌లో మృతిచెందాడు. ఆదివారం తన స్వగ్రామమైన గుండాపురంకు బంధుమిత్రుల సహాయంతో మృతదేహాన్ని తీసుకొని వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. పొట్ట కూటి కోసం వెల్లి కుటుంబం పెద్ద మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. కావున ప్రభుత్వం వారి కుటుంబానికి సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

విశాలాంధ్ర- కమలాపురం : స్థానిక సిఎస్ఐ టౌన్ చర్చ్ రెవరెండ్ సాత్ సాశీల్యా గురువులమ్మ ఆధ్వర్యంలో క్రైస్తవులు తమ కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. గుడ్ ఫ్రైడే కి ముందుగా వచ్చే ఆదివారం రోజు పురవీధుల గుండా దేవుని ఊరేగిస్తూ ఖర్జూరపు మట్టలు చేత పట్టుకుని హోసన్న, రాజుల రాజుకు ప్రభువుల ప్రభువుకు, జయం అంటూ నినాదాలు చేస్తూ తమ వెంట ప్రభువు ఉన్నాడనే నమ్మకంగా క్రైస్తవులు ఖర్జూర మరియు ఈత మట్టలు పట్టుకొని ఊరేగించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సహోదరి సహోదరులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పుట్టా సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం లెక్కవారిపల్లి గ్రామ పంచాయతీ గంజికుంట సుగాలి తండా గ్రామానికి వైఎస్ఆర్సిపి నాయకులు హేమా నాయక్, బాలాజీ నాయక్, బాలా నాయక్, రాముడు నాయక్, భీమ్లా నాయక్, రామంజి నాయక్, శివ నాయక్, మరియు వారి అనుచర వర్గం ప్రొద్దుటూరు లోని పుట్టా సుధాకర్ యాదవ్ నివాసం నందు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు భీమయ్య రామచంద్ర నాయుడు జయభారత్ రెడ్డి, కిషోర్ సుబ్బారాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రం లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో బేల్ దారి అబి రామ్ (23) ఆకస్మింగా మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఎపి 04 జెడ్ 0325 నెంబరు గల కడప ఆర్టీసీ డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు తిరుపతి వైపు నుండి కడప కు వెలుతున్న సమయంలో మోటర్ బైక్ మీద వెలుతున్న అబిరామ్ అతివేగంగా వచ్చి ముందు వెలుతున్న లారీ ని ఓవర్ టేక్ చేయబోయి ఆర్టీసీ బస్సును ఢీ కొని మృతి చెందాడని అర్బన్ సిఐ టి.బాబు తెలిపారు. రోడ్డు ప్రమాద సమాచారం అందుకున్న సిఐ, ఎస్ఐ హుసావత్ డాక్టర నాయక్ వారి సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్రమబద్దీకరించారు.పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ వైద్యశాల కు తరలించి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని మల్లాలకుంట కు చెందిన అబిరామ్ రైల్వేకోడూరుకు వచ్చి బేల్ దారి పనులు, షాపుల్లో వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం కొన సాగిస్తున్నాడు.మృతుడు పై ఆధారపడిన తల్లిదండ్రుల పరిస్థితి దయనీయంగా మారింది.

శతాబ్ది ఉత్సవాలు టౌన్ బ్యాంక్

విశాలాంధ్ర - మదనపల్లి: కోఆప రేటివ్ బ్యాంక్ సాధన సమావేశం ఆదివారం బ్యాంక్ కార్యాలయంలో బ్యాంక్ అసిస్టెంట్ రిజిస్టర్ శ్యాం ప్రకాష్ రెడ్డి అధ్యక్షత వహించారు ప్రసాద్ మాట్లాడుతూ సంవత్సరం ప్రారంభం బ్యాంక్ యొక్క వ్యాపారం 145 కోట్లు ఉండగా నేటికీ 147.72 కోట్లుగా అందులో బ్యాంక్ డిపాజిట్లు 89 10 47 కోట్లు అప్పులు 58.25 కోట్లు బ్యాంక్ సొంత నిధులు 11.75 కోట్లు వివరాలు తెలిపారు అందులో అప్పులు ఏడు శాతం లోపల ఉన్న నిబంధనలు కంతులు వారిగా చెల్లించిన ఖాతాలను వెంటనే బ్యాంకు సహకరించవలసిన కోరారు బ్యాంక్ ప్రభుత్వం సెక్యూరిటీ కింద 15.1 డిపాజిట్లు చేయవలసిందిగా ఉదన్నారు అలాగే వ్యాపారులకు బంగారు నగలపై డైలీ లోన్లు ఓవర్ డ్రాప్ సదుపాయం కల్పించామని కావున వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వి ని చేసుకోవాలని కోరారు 2024 ఆరోనెల 24వ తేదీ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. ఈ సమావేశం లో జయేంద్రనాయుడు, రవి చిన్నారెడ్డి పాల్గొన్నారు.

క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: టీ. బి. యూనిట్ పరిధిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్బంగా లక్కీరెడ్డిపల్లి బస్టాండ్ లో ర్యాలీ మరియు ప్రతిజ్ఞ యమ్. వో. టీ. సి. వైద్య అధికారి డాక్టర్ సిదయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది %ఎతీ% సిదయ్య మాట్లాడుతూ క్షయ లక్షణాలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రి కివచ్చి గల్ల పరీక్ష, ఎక్స్ రే ఉచితంగా చేసి వ్యాధి నిర్ధార చేస్తామన్నారు. టీ. బి. లక్షణాలు.. రెండు వరాలు దగ్గు, సాయంత్రం జ్వరం, బరువు తగ్గడం,చెస్ట్ పెయిన్, దగ్గి నప్పుడు గళ్ళ లో రక్తం పడటం, ఆకలి లేక పోవడం టీ. బి.లక్షణాలు. క్షయ వ్యాధి కి మందులు తీసుకుంటే పూర్తిగా నయమవు తుం ది. ఈకార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలోఫర్ బేగం, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్, టీ. బి. సూపర్ వైజర్ హరి, సూపెర్వాజర్ మని, జవహర, పుష్పవతి, సునీల్, ఆశా కార్యకర్తలు, పాలొగొన్నారు.

కడపను మోడల్ నగరంగా అభివృద్ధి చేస్తాం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే, ప్రజా సమస్యలన్నీ పరిష్క రించి, కడపను మోడల్ నగరంగా అభివృద్ధి చేస్తామని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివా సరెడ్డి పేర్కొన్నారు. ఐఎం ఏ హాల్, రవీంద్ర నగర్ లో రాజ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిజెపితో టిడిపి పొత్తుపై వైసిపి నేతలు విష ప్రచారం చేస్తున్నారని, జగన్ అసమర్థత పాలనతో అధోగతి పాలైన రాష్ట్ర భవిష్యత్తు కోసమే బిజెపితో పొత్తు అన్నారు. ముస్లిం, మైనార్టీ వ్యతిరేక ఎన్ ఆర్ సి బిల్లుకు వైసిపి ఎందుకు మద్దతు తెలిపిందని ఆయన నిలదీశారు. కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ వైసీపీకి మరో మారు పొరపాటున ఓటు వేస్తే, మీతో కలిసి మేము తమిళనాడుకు వెళ్లాల్సిందేనని ఆమె హెచ్చరించారు. కరోనా సమయంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు అలాగే కొనసాగుతున్నా యని, ఇతర రాష్ట్రాలతో, మన రాష్ట్రంలో ఇంధన ధరలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. తెలుగు దేశం హయాంలో దుల్హన్ పథకం ద్వారా 40,000 మంది లబ్ది పొందారని, జగన్ అధికారంలోకి రాగానే, పథకాన్ని రద్దుచేసి, తిరిగి రకరకాల నిబంధనలు పెట్టి ముస్లిం, మైనార్టీలను మోసం చేశారని మండిపడ్డారు. జగనన్న ఇండ్లు, జీవనానికి యోగ్యం కాని చోట ఇచ్చి పేదల బ్రతుకులతో ఆడుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. చంద్రబాబు టిడ్కో ఇండ్లు పూర్తి చేస్తే, లబ్ధిదారులకు ఇంతవరకు అప్పు చెప్పకుండా, వారి రంగులు మాత్రం వాటికి వేసుకున్నారని, అధికారంలోకి రాగానే లబ్ధిదా రులకు అందించి, వైసీపీ నాయ కులు చేసిన కబ్జా భూములను కక్కిస్తామని ఆమె హెచ్చరించారు. చంద్రబాబు ముఖ్యమం త్రి కాగానే పెన్షన్ పెంపు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చే బాధ్యత తనదే అన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్న తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి 15000 వేలు, ఇంటింటికి కులాయి కనెక్షన్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ, 3000 వేలు అందిస్తామన్నారు. పైసా వసూల్ పాలనను తరిమికొట్టాలని ఆమె కోరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చెత్త పై పన్ను వసూలు చేసే చెత్త పాలన అవసరమా అని అన్నారు. వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చిందా అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతను జాబ్ క్యాలెండర్ పేరుతో వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని చెప్పారు. ఉన్న పరిశ్రమలను రాష్ట్రం దాటించి, వచ్చే పరిశ్రమలను రానివ్వ కుండా రాష్ట్ర ప్రగతిని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ దే అన్నారు. అనంతరం అధిక సంఖ్యలో యువత, మహిళలు పార్టీలో చేరగా, వారికి గోవర్ధన్ రెడ్డి, మాధవిలు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

టిడిపి అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రంగా మదనపల్లి



విశాలాంధ్ర -మదనపల్లె : కురుబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లె రెడ్డి ప్రసాద్, కురువంక ఎంపిటిసి హరిక ను వైసీపీ నుంచి టిడిపి లోనికి మాజీ ఎమ్మెల్యే షాజహ భాష ఆధ్వర్యంలో సాధరణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో షాజహాన్ భాష మాట్లాడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలన చేసిన జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఎక్కడ చూసినా భూ దందాలతో వేలకోట్ల ఆస్తులను కైవసం చేసుకున్నారు. చంద్రబాబు నాయుడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేపట్టగానే రాష్ట్రంలో జరిగిన అవినీతి ఫైళ్లపై విచారణ చేపట్టి కటకటాల వెనక్కు రాష్ట్ర మంత్రి వర్గాన్ని పంపక తప్పదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసినా అరాచకాలు .ఆంధ్రప్రదేశ్ ఈ ప్రభుత్వం పిల్లలకు డ్రగ్స్ కు అలవాటు చేసి పెద్దలకు యాసిడ్ తో కూడిన మద్యం ప్రభుత్వం సరఫరా చేసి కిడ్నీలు పనికి రాకుండా చేస్తున్నది అన్నా రు. ఇసుక మాఫియా ను ప్రేరేపించి సామాన్యులకు ఇల్లు కట్టుకోలేని స్థితికి చేర్చిన ప్రభుత్వం ఇదేనని అలాగే జగన్మోహన్ రెడ్డి పై ఉన్న 13 కేసుల కోసం నిత్యం మోడీ కాళ్లు పట్టుకున్న ఏక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అంతేకాకుండా ఒక ముఖ్యమంత్రి కి ఉండవలసిన అర్హతలు విధివిధానాలు లేకపోవడంతో ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అలాగే తన నివాసం ఉన్న తాడేపల్లికి తప్ప ఏ రోజు సచివాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించలేని దౌర్భాగ్య ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సలహాలతో రాష్ట్రాన్ని దోచుకున్నరు తప్ప అభివృద్దికి లేదన్నారు ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ చిన్నబాబు పఠాన్ ఖాదర్ ఖాన్ మాజీ సర్పంచ్ సీనా ఆర్ జె డి వెంకటేష్ మధు అంజి కృష్ణప్ప తెగులు పాల్గొన్నారు.

టెన్త్ మూల్యాంకన సమస్యలు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పదో తరగతి స్పాట్ వేల్యూషన్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదే శ్ ఉపా ధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్. శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రాయ చోటిలో స్థానిక జూనియర్ కాలేజీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా య సంఘం అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ క్రానిక్ మరియు డయాలసిస్ తో పాటు, దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడుతున్న ఉపాధ్యాయులను ఎస్ఎస్సి స్పాట్ వాల్యూస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.అలానే చంటి బిడ్డ తల్లులకు, ఓపెన్ హార్ట్ సర్జరీ మరియు గుండె వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యా యులకు మినహాయిం పు ఇవ్వాలని కోరినారు.పదవి విరమ ణకు దగ్గర్లో ఉన్న 60 సంవత్సరాలు నిండిన ఉపాధ్యా యులకు స్పాట్ వాల్యుయేషన్ నుంచి మినహాయించాలని తెలియజేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించినటు వంటి జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ రాబో యే ఎన్నికల్లో ఎన్నికల విధుల్లో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యా యులకు ఎన్నికల విధుల నుంచి మినహా యింపు ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రమణారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఎస్ఎస్సి స్పాట్ వాలేషన్ సంబంధించినటు వంటి రెమినరేషన్ ఇంకా ఉపాధ్యా యులకు చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించాలని డిమాం డ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి మధుమతి మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిల్ని వెంటనే చెల్లించాలని అన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఆర్ రామాంజ నేయరెడ్డి, అపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురాం, సెట్టెం ఆంజనేయులు జిల్లా కోశాధికారి శివశంకర్, రాజంపేట డివిజనల్ కార్యదర్శి గోవిందమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వర్,వెంకటేశ్వర్లు, కే నరసింహులు, నాగులయ్య మల్లయ్య ,కవిత జిల్లా కార్యవర్గ సభ్యులు కేపీ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని బండకాడ ఈడిగ పల్లెలో వెలిసిన శ్రీ గంగమ్మతల్లికి రెండు రోజులుగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరణాల మహో త్సవం సందర్బంగా శనివారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వ హించారు. అనంతరం రాత్రికి భక్తులు చాందిని బండ్లు కట్టి రంగురంగుల విద్యుత్ దీపాలాలతో రంగం రంగం వైభవం చక్క భజనలు కోలాటాలతో చాందిని బండ్లు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ -5 ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య కె. అనిత ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండలం కొప్పర్తిలో ఏడు వారం రోజులు సేవా కార్యక్రమాలతో శిబిరాన్ని ముగించారు. చివరి రోజున స్థానిక పాఠశాలలో విద్యార్థు లకు వారి తల్లిదండ్రులకు పోషకాహార లోపం, సమతుల్య ఆహారం గురించి ఆచార్య అనిత అవగాహన కల్పించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వాలపరంగా లభిస్తున్న సహకారం గురించి తెలిపారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, 0-6 ఏళ్ల పిల్లలకు సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని గురించి తెలిపారు. తల్లులకు సందేహ నివృత్తి చేశారు. అనం తరం వారం రోజులపాటు గ్రామంలో నిర్వ హించిన సేవా కార్యక్రమాల గురించి వివ రించారు. స్వచ్ఛభారత్, ఓటరు అవగా హ న, మొక్కలు నాటి వాటికి సంరక్షం చడం, భూ సంరక్షణ, ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించా మన్నారు.

ముగ్గురు ఆత్మహత్యకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి

విశాలాంధ్ర - కమలాపురం : ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెం దిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ప్రభుత్వం సమా ధానం చెప్పాలని తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తానరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మాచిరెడ్డిపల్లెలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడు తూముగ్గురు ఆత్మహత్యకు తమ మరణానికి రెవెన్యూ అధికారులే బాధ్యులని సూసైడ్ నోట్ రాసిన మృతులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఇలాంటి మరణాలకు ఏమి సమాధా నం చెబుతాడు అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే వారి భూమి వారికి వచ్చేలా చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాషాలు పాల్గొన్నారు

అనంతపురం గంగమ్మ దేవతకు ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : వర్షాలు కురిపించి ప్రజలు , రైతులు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడమ్మా అంటూ మండలంలోని శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, ప్రత్యేక అధికారి చమర్తి రవీంద్ర రాజు లు అమ్మవారి దర్శనాన్ని కల్పింపచేసి, ఆలయ మర్యాదలతో వారికి దుశాల వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉంటాయని, అమ్మవారిని ఆరాధించిన ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో ఉంటారని వారు అన్నారు. ఆదివారం కావడంతో భక్తులు తాకిడి ఒక్కసారిగా పెరగడంతో అటు ఆలయం సిబ్బంది పోలీసులు క్యూలైన్ల ద్వారా భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పింపచేశారు. మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. ఆలయ పూజారులు అయిన చెల్లి వంశీయులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచులు కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారా యణ ,శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, రాజబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 46వ డివిజన్లో పీస్ స్కూల్ అధినేత, అంతర్జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రజలు రెండు ఓట్లు వేయాలని, ఏ గుర్తుకు మీరు ఓటు వేయాలి, అనే అనుమానం మీకు ఉంటుంది. మీరు హస్తం గుర్తుకు వెయిట్ చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పథకాలన్నీ కొనసాగుతాయని, అదనంగా కొత్త మూడు పథకాలు కలుస్తాయని అవి 500 రూపాయలకు వంట గ్యాస్, ప్రతి పేద కుటుంబానికి నెలకు 5000 రూపాయలు ఇస్తామని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు వారి అకౌంట్లో వేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రాజశేఖర్ రెడ్డి కూతురని రాజశేఖర్ ని దృష్టిలో ఉంచుకొని అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పూలా నజీర్ అహ్మద్, మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, ఉత్తన్న, అమర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ వివాహాలను అభినందించాలి

(మొదటి పేజీ తరువాయి) జీవితాలతో చెలగాటమాడొద్దని కోరారు. ఇదే సమయంలో క్షణికావేశాల ప్రేమల వల్ల జరిగే అనర్థాల కంటే ఒకరినొకరు అర్థం చేసుకుని జీవిత భాగస్వాములు కావటం శుభసూచకమని చెప్పారు. ప్రేమ వివాహాలు గొప్పకాదని, ఆదర్శంగా జీవించి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఉన్నటువంటి ప్రజలు డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కే మునయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం: టీడీపీ, జనసేన

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : నిన్న జరిగిన ఘటన యావత్ ప్రపంచానికి తెలిసిందని ఇలాంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని పాల సుబ్బారావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బత్యాల చెంగల్రాయుడు, అన్నమయ్య తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్రాజు, రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకులు అతికారి దినేష్ అన్నారు. ఆదివారం వారు బాధితులైన పాల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సుబ్బారావు పెద్దకుమార్తె పాల లక్ష్మీ ప్రసన్న హైదరాబాద్లో చదువుకుంటుండగా ఆమెకు అన్ని విధాలా టీడీపీ ఆదుకుంటుందని ఉద్యోగం, తిండి, భూమి సహా అన్నివిధాలుగా వచ్చేందుకు తెలుగు దేశం పార్టీ కృషి చేస్తుందని అలాగే చనిపోయిన ముగ్గురికి ఎక్స్గ్రేషియా ఒకొక్కరికి కోటి రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుల దహన సంస్కారాల కోసం కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. 2018-19 సంవత్సరంలో పాల సుబ్బారావుకు పీఎం కిసాన్ పథకం ద్వారా డబ్బులు ఆయన అకౌంట్లో పడడం జరిగిందని ఆయన భూమి కాకపోతే ఎందుకు పడుతుందని టీడీపీ నాయకులు ప్రశ్నించారు. ఈ మరణాలపై పోలీసు యంత్రాంగం న్యాయవిచారణ జరపాలని మర ణాలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. అంతేకాకుండా వారు మాట్లాడుతూ హత్యలా, ఆత్మహత్యలా అని దీనిని కడప జిల్లా ఎస్పీ త్వరలోనే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జగన్మోహన్ రాజు చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పాల సుబ్బారావు కుమార్తె పాల లక్ష్మీప్రసన్నతో చరవాణి ద్వారా 5 నిముషాల పాటు మాట్లాడారు. అన్ని విధాలా మనోధైర్యం చెప్పి పార్టీ అండదండలు ఉంటాయని ఆ పాప విలేకరుల సమావేశంలో చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ, టీడీపీ నాయకుడు తుమ్మలకుంట ఈశ్వరయ్య, ఉన్నం కిరణ్స్వామి, రాజంపేట బీజేపీ నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు, బీసీ బాలఏకల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గిరిగింజ శివప్రసాద్ నాయుడు, సిద్దవటం మండల పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్రెడ్డి, మంటపం పల్లె ఎంపీటీసీ సుంకేసుల బాషా, కోనేటిశెట్టి రవి, రాజంపేట పట్టణ టీడీపీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, దారపనేని దశరథ నాయుడు, పసుపులేటి దుర్గాప్రవీణ్, బీసీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామగంగా నరసింహ, మోదగల హరి, గొబ్బిళ్ల సుబ్బరాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, శివారెడ్డి, హరినాధరెడ్డి, చల్లా రోశయ్య, ఆంజనేయులు రెడ్డి, ఆలూరు వెంక టసుబ్బయ్య, రవిశంకర్, హరినాధ్రెడ్డి, శివారెడ్డి, బొడిచర్ల శీను, పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాలసుబ్బారావు పాల్గొన్నారు.

రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్ అసోసియేషన్కు స్థలం వితరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్కు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి 5సెంట్ల స్థలాన్ని వితరణగా అందించారు. ఆదివారం స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్హాల్ రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ వెల్ఫేర్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఉండబడిన టెక్నీషియన్లు సమస్యలు తమ దృష్టికి తెచ్చారన్నారు. ప్రొద్దుటూరులో 400మంది రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్లు ఉన్నారని అన్నారు. వారి సమస్యలను అసోసియేషన్ సభ్యులు తమదృష్టికి తీసుకు రావడంతో ప్రధానంగా అసోసియేషన్ కార్యాలయానికి 5సెంట్ల స్థలాన్ని అందిస్తున్నామన్నారు. తదనంతరం వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ రఘు రామిరెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలలో మాత్రమే టెక్నీషియన్లకు పని ఉంటుందని ఈ నాలుగు నెలలు పనికాలంలో సంపాదించుకున్న డబ్బుతో ఏడాదిపాటు జీవనం సాగించాల్సి ఉంటుందన్నారు. మా సమస్యలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్రెడ్డి దృష్టికి తీసుకురావ డంతో జమస్యలను పరిష్కరిస్తామని పేర్కొనడమే కాకుండా అసోసియేషన్ కార్యాలయానికి 5సెంట్ల స్థలాన్ని ఇవ్వడం పట్ల సభ్యులందరూ ఎంతో హర్షిస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టెక్నీషియన్ల మసస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ నెల 27వ తేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రొద్దుటూరు పర్యటనలో వినతి పత్రాన్ని కూడ సమర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సెక్రటరీ జీలాని, ట్రెజరర్ ఈవి మనోహర్, స్టేట్ ట్రెజరర్ వీరశంకర్యాదవ్, పాల్గొన్నారు.

కాంగ్రెస్లో చేరిన శీలం గంగయ్య

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలం తంబళ్ల గొంది పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన శీలం గంగయ్య ఆదివారం జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, పిసిసి మీడియా చైర్మన్ తలసిరెడ్డి సమక్షం లో కడప కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.

భద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి

విశాలాంధ్ర - కమలాపురం : పనిచేసే పరిశ్రమల లో ఉద్యోగులు కార్మికులు భద్రత నియమాలు తప్పని సరి పాటిస్తే తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని డిప్యూటీ చీఫ్ ఆ పరిశ్రమ అధికారి కే కృష్ణమూర్తి, ఆ పరిశ్రమ చీఫ్ మేనేజర్ సాయి రమేష్లు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని నళింగాయపల్లె గ్రామ సమీపంలోని భారతి పరిశ్రమలో 53వ జాతీయ భద్రత వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ మూర్తి సాయి రమేష్ లు ఆ పరిశ్రమంలోని కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగు లు కార్మికుల భద్రత తో పాటు ఆరోగ్యం ముఖ్యమని అన్నారు. భద్రత నియమాలను తప్పనిసరి పాటిస్తే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని తెలిపారు ఆరోగ్యాన్ని కాపాడుకుంటే సామర్థ్యంగా పని చేయ వచ్చని పరిశ్రమల కార్మికుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ పరిశ్రమలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భావి తరాలకు తాము మేలు చేస్తున్నా మా లేదా అని తెలుసుకొని పనిచేయాలన్నారు. పరిశ్రమ మేనేజర్ పేర్ల భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ భద్రత అనేది మన అందరి బాధ్యత అని తెలిపారు పరిశ్రమల పని చేసే సమయంలో భద్రత పరికరాలను గురించి తెలుసు కోవాలని తెలిపారు. భద్రత పద్ధతులను పాటిస్తూ పని చేయాలని తెలిపారు అనంతరం పీపీ ఈ స్టాండ్లను ప్రారంభించారు భద్రత పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అంతకుముందే భారతి సిమెంట్ పరిశ్రమ ఆవరణంలో కే కృష్ణమూర్తి సాయి రమేష్లు భద్రత సంబంధిత పథకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ డి జీఎం జగదీశ్వర్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందు హిందూ ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని, సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు..అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, యస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు. కడప పట్టణంలోని కడప నగరంలోని 2వ డివిజన్ తిలక్ నగర్ లోని రహమతుల్లా మస్జిద్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి యస్ బి. అంజాద్ భాష మాట్లాడుతూ.....30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ క్రమంలో రహమతుల్లా మస్జిద్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే ఈదుల్ ఫితర్(రంజాన్) ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందువల్ల మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు.అలాగే ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్ఠగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ అల్లా మన్ననలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్బి.అహ్మద్ బాషా, 2వ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, మహమ్మద్ షఫీ,నాయకులు తోట కృష్ణ రామ్మోహన్ రెడ్డి రమేష్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, కోలా కొండయ్య, రామకృష్ణ, తిలక్ నగర్ మోహన్ గౌస్ పీర్,మౌలా, నూరుల్లా, దౌలా మహబూబ్ బాషా, సజ్జాద్ పాల్గొన్నారు.

టీడీపీ గూటికి చేరిన బెల్లె రెడ్డి ప్రసాద్,బెల్లె ఎంపీటీసీ హారిక

- కురవంక నుండి 100 మంది పార్టీలో చేరిక..సాదరంగా ఆహ్వానించిన ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : కురుబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లె రెడ్డి ప్రసాద్,కురువంక ఎంపిటిసి బెల్లె హారతిలు ఆదివారం టీడీపీ గూటికి చేరారు. వారితోపాటు కురువంకలోని మరో 100 మంది పార్టీ తీర్థం పుచ్చు కున్నారు.వీరందరికీ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు.కురవంకలోని బెల్లె రెడ్డి ప్రసాద్ నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ కప్పల శ్రీరాములు,వైసిపి వార్డు మెంబర్ నాగరాజు,రామకృష్ణ, సునీల్,విజయ్ కుమార్,గంగులయ్య,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజన్న,లోకేష్,కవితమ్మ,చెంగప్ప,రాయల్ గణి తది తరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా వైఎస్ఆర్సిపి విధానాలతో రాష్ట్రం సర్వనాశనం అయి పోయిందన్నారు.ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు.సీఎం అనుచరగణం చేసినా అరాచకాలు అంతా కాదని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఈ ప్రభుత్వం పిల్లలకు డ్రగ్స్‌కు అలవాటు చేసి పెద్ద లకు యాసిడ్‌తో కూడిన మద్యం ప్రభుత్వం సరఫరా చేసి కిడ్నీలు పనికి రాకుండా చేస్తుందన్నారు. ఇసుక మాఫియాను ప్రేరేపించి సామాన్యులకు ఇల్లు కట్టుకోలేని స్థితికి చేర్చిన ప్రభుత్వం ఇదేనని అలాగే జగన్మోహన్ రెడ్డి పై ఉన్న 13 కేసుల కోసం నిత్యం మోదీ కాళ్లు పట్టుకున్న ఏక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అలాగే తన నివాసం ఉన్న తాడేపల్లికి తప్ప ఏ రోజు సెక్రెటరీ ప్రజా దర్బార్ నిర్వహించలేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సలహాలతో రాష్ట్రాన్ని దోచుకున్న తప్ప అభివృద్ధికి వేరే లేదన్నారు ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ చిన్నబాబు పఠాన్ ఖాదర్ ఖాన్ మాజీ సర్పంచ్ సీనా ఆర్ జె డి వెంకటేష్ మధు అంజి కృష్ణప్ప తెగులు పాల్గొన్నారు

ఘనంగా మనాలీ స్మృతుల గ్రంధావిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లె : మహిళా డిగ్రీ కళాశాల ఆంగ్ల ఉపన్యాసకురాలు జింకల మోహనవల్లి రచించిన తమ యాత్రా అనుభవాల గ్రంథం అయిన'మనాలీ స్మృతులు' యొక్క గ్రంధావిష్కరణ ప్రజా చైతన్య స్రవంతి వారి ఆధ్వర్యంలో జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల సెంట్రల్ హాలు ఆదివారం కవయిత్రి, గాయని అయిన మాకం ప్రసన్నలక్ష్మి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు హిమాలయ పర్వతాలలోని మనాలిలో ఎన్.ఎస్.ఎస్. క్యాంపులో పాల్గొన్న మోహన్‌వల్లి తమ అను భవాలను అద్భుతంగా గ్రంథ రూపంలోకి తీసుకువచ్చారని తెలుపుతూ అభినందనలు అందజేశారు.రచయిత, సాహితీ విమర్శ కులు అయిన వేంపల్లి సికిందర్ గ్రంధావిష్కరణ గావించి హిమాలయాలలో తాము మనాలి లో పర్యటించిన జ్ఞాపకాలను సభికులకు నివేదించారు. కథ, నవలా రచయిత సాహితీ సద్విమర్శకులు అయిన టీ.ఎస్.ఏ. కృష్ణమూర్తి గ్రంథ సమీక్ష కావిస్తూ ఎలెక్స్ హేలి, ఎం.ఆదినారాయణ, కట్టమంచి బాలకృష్ణారెడ్డి, మధురాంతకం నరేంద్ర తదితరుల రచనల బాటలో సాగిన 'మనాలి స్మృతులు' గ్రంధాన్ని గూర్చి వివరిస్తూ కూలంకషంగా సమీక్షించారు. ముఖ్య అతిథి జ్ఞానోదయ ప్రసాదరావు గ్రంథంలోని రచయిత్రి అనుభవాలతో కొన్ని తమ జీవితంలో కూడా జరిగిన వైనాన్ని వివరించారు. ఎం. శ్రీనివాసులు ప్రసంగిస్తూ సమాజంలో ఎవరినైనా సరే ప్రోత్సహించడానికి సామాజిక స్పృహ కలిగిన వారందరూ ముందుకు రావాలన్నారు.రచయిత్రి జింకల మోహన వల్లి తమ విద్యాభ్యాసం మధ్యలో వివాహం జరగడం భర్త ప్రోత్సాహంతో ఒక్కో అడుగు ముందుకు వేసుకుంటూ పీహెచ్డీ స్థాయికి ఎదగడంతో ప్రారంభించి హార్సిలీలో ఎన్ఎస్ఎస్ క్యాంపుతో ప్రారంభించామన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ ను డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్‌గామార్చినవైసిపి-టీడీపీఆరోపణ

విశాలాంధ్ర-పీలేరు:స్వర్ణాంధ్ర ప్రదేశ్ ను డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్ గా వైసీపీ మార్చిందని పీలేరు టీడీపీ రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి,మాజీ మండల అధ్య క్షులు అమరనాద రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి,పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలిశెట్టి సురేంద్ర లు మాటలాడుతు తెలుగుదేశంపార్టీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో మొదటి స్థానంలో ఉంచారని టీడీపీ శ్రేణులు మండిపడ్డారు. పీలేరు పట్టణంలోనిటీడీపీ కార్యాలయంలో శ్రేణులు విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖాకేంద్రంగా పట్టుబడిన కంటైనర్లో మార్ఫిన్,కొకైన్,హెరాయిన్, యాంఫెటమిన్, మెస్కిలన్వంటిభయంకర మత్తు పదార్థాలు ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని అన్నారు.గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21వేలకోట్ల విలువైన హెరాయిన్ దిగుమతితో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారన్నారు.ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్ తో కలిపి రూ.50వేల కోట్లు విలు వైన 25వేల కిలోల భయంకరమైన డ్రగ్స్ దొరకడం అందరిని ఆశ్చర్య పరచింద న్నారు.సోషల్మీడియాలోఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీకి ఆ పాదించే కుట్ర చేస్తున్నారన్నారు.16న కంటైనర్దొరికి తే20తేదీవరకు సీబీఐఅధికారుల్ని నిలువరిం చారని, డ్రగ్స్ వెనుక తాడేపల్లి హస్తముందని అందుకే వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారన్నారు.ఇప్పటికైనా సీబీఐ వారు దర్యాప్తు ముమ్మరం చేసి పూర్వాపరాలు పరిశీలించి ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ మాఫియా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, ప్రముఖనేత కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి, గాజుల రవికుమార్, రమణారెడ్డి, శివారెడ్డి,పీలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి,పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్. ఖాదర్, పురుషోత్తం రెడ్డి, గాండ్లవిజయ్ కుమార్, హనీఫ్, ఖాదర్, ముబారక్, రెడ్డిముని,క్రాంతి,వెంకటేష్పృష్ణయ్య,వెంకట రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి



విశాలాంధ్ర-రామసముద్రం :ఎన్నికల నియమాలు ఎవరు ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తప్పవని మదనపల్లి డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు ఆదివారం ఆయన రామసముద్రం మం డలంలో సరిహద్దు చెక్పోస్టులను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సరిహద్దు రాష్ట్రమైన కర్ణాటక నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరి శీలించాలని సంబంధితపోలీసులకు ఆదేశాలు జారీ చేశారు ఎక్కడ ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే తనిఖీలు చేపట్టాలని తెలిపారు. అక్రమ మద్యం నగదు పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐసద్గురుడు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాలలకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన సంక్షేమ పథకాలకు కృషి

విశాలాంధ్ర-పీలేరు: మాలమహానాడు పీలే రు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమా వేశం జరిగింది. సమావేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లి కార్జున అధ్యక్షతన భారత రత్న రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ " బాబా సాహెబ్ అంబేద్కర్, మాలమహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి. వి. రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావేశానికి ముఖ్య అతిధులుగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన అనేక సంక్షేమ పథకాలు రద్దుచేసి మాలల వల్లనే అధికారంలోకి వచ్చామనే సంగతి మరచారన్నారు. మాలలపై అగ్రకులాలవారు చేసే అరాచక కులదాడులను అరికట్టే ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టమును నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు మాల ప్రజాప్రతినిధులు, మాల రాజకీయ నాయకులు ఎదిరించి సాధించలేకపోవుట తీరని నష్టమని అన్నా రు. మాలమహానాడు సీనియర్ నాయకులు కె, గట్టప్ప మాట్లా డుతూ ఎంత ఎక్కువ కాలం బ్రతికామన్నది కాదు.ఎంతగొప్పగా జాతికి ఉపయోగపడే విధంగా బ్రతికామన్నది ముఖ్యం మాల నాయకులు అగ్ర మనువాద నాయకులకు బానిసలుగా వున్నం తవరకు రాజ్యాధికారం ఎప్పటికి రాదని ఆ బానిసత్వమనే చెంచా గిరిని వదలేసి రాజ్యాధికారం వైపు బాటలు వేయాలని పిలుపు నిచ్చారు. తదుపరి పీలేరు మండల మాలమహానాడు నూతన కమిటీ మండల అధ్యక్షులుగా గుండ్లూరు రవీంద్ర, మండల ప్రధాన కార్యదర్శిగా బద్దె భాను ప్రకాష్,మండలగౌరవా ధ్యక్షులుగా మల్లేపల్లిచంద్రయ్య,ఉపాధ్యక్షులుగా గుర్రం లోకనాథం,జెట్టి రాజశేఖర్, కార్యదర్శిగా టంగుటూరి శేషాద్రి, ప్రచార కార్యదర్శిగా టంగుటూరి ప్రభు తేజ, సహాయ కార్య దర్శులుగా దప్పేపల్లి ఆనంద్,గుండ్లూరి నాగేంద్ర,డి.వి. రమణ, కోశాదికారిగా కె, చిరంజీవి, అధికార ప్రతినిధులుగా తుమ్మల రవి కుమార్, మద్దెల హరి బాబు, కార్యవర్గ సభ్యులుగా జి, రెడ్డెప్ప, కె, రాజన్న, యస్, గణేష్, జి, గంగయ్య, ఎ, రెడ్డెప్ప, ఎకగ్రీవంగా ఎంపికచేశారు.

ఇవేం ఎన్నికల నిబంధనలు



విశాలాంధ్ర-రామసముద్రం : ఇవేం ఎన్నికలు నిబం ధనలంటూ ప్రజలు ఎన్నికల అధికారులను ప్రశ్నిస్తున్నారు అడుగడుగునా కోడ్ ఉల్లంఘన జరుగుతోందంటూ ప్రజలు మండిపడుతున్నారు మండల కేంద్రమైన రామసముద్రం ఒకటవ సచివాలయం వద్ద బియ్యం సరఫరా చేసే వాహనం నిలబెట్టారు వాహనంపై అధికారిక ఫోటోలు ఉండడం గమనార్హం ఏపీ 39 టీఆర్ 68 90 నెంబర్ గల బియ్యం వాహనం నిలబెట్టారు. ఇప్పటికైనా సంబంధిత ఎన్నికల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

పీలేరులో గిరిజన యానాది మేల్కొలుపుసమావేశం

విశాలాంధ్ర-పీలేరు :ఆదివారం ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, రాష్ట్ర గౌర వాధ్యక్షులు జానం గంగిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి నగర్‌లోని ఒక ప్రైవేటు కోచింగ్ సెంటర్‌లో గిరిజన యానాది మేల్కొలుపు సభ జరిగింది. ఈ సమావేశానికి "గిరిజన యానాది సంఘాల మహాకూటమి" రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బాపట్ల వెంకటపతి, పరమాల గోపి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వెనుకబడి, దీనావస్థలో జీవిస్తు న్నది గిరిజన యానాది జాతి అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజన యానాది బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న ట్లుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో యానాదులు అత్యధిక శాతం ఉన్నప్పటికీ వారికి రాజకీయ సాధి కారత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలలో యానాదులు పక్షాన మాట్లాడే గొంతుకు లేకపోవడం చాలా బాధాకరం కాబట్టి తమ జాతిని తామే ముందుకు నడిపించే బాధ్యతగా తీసుకొని రాష్ట్రంలోని 28 గిరిజన యానాది సంఘాలు కలిసి మహా కూటమి గా ఏర్పడిందన్నారు. భవిష్యత్తులోయానాదిసంఘాల మహాకూటమి రాజకీయపార్టీగా అవతరించబోతుందని తెలిపారు.అనంతరం యానాది సంఘాల మహాకూటమి అన్నమయ్య జిల్లా శాఖను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.అన్నమయ్య జిల్లా చైర్మన్ గా గద్దం శ్రీనివా సులు, అధ్యక్షులుగా కుప్పం రాజేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా గాలేటి వెంకటేశ్వర, కోశాధికారిగా గానుగపెంట సిద్దు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నచ్చుకూరి రెడ్డప్ప, జాయింట్ సెక్రటరీగా ముత్యం తిరుపాల్, కార్యదర్శిగా నగిరిపాటి వెంకటేష్, గౌరవాధ్యక్షులు, మీడియా సమన్వయకర్తగా జానం గంగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.వారు మాట్లాడుతూ తమకు ఈ పదవులు మరింత బాధ్యత పెంచాయని యానాది జాతి సంక్షేమం, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన యానాది సంఘం నాయకులు డాక్టర్వెం కటరమణ,నారాయణమ్మ, టేకుమంద రెడ్డప్ప, పాపయ్య, నిమ్మన పల్లి రెడ్డప్ప, సోమల గంగులప్ప, ఆదినారాయణ, మహాకూటమి రాష్ట్ర నాయకులు చలంచర్ల ప్రసాద్, ఇండ్ల వెంకట సుబ్బా రావు,పారాల పరమేశం, అన్నమయ్య జిల్లా, ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా గిరిజన యానాది నాయకులు పాల్గొన్నారు.

తలుపుల వైద్యాధికారికి ఉత్తమ సేవా పురస్కారం



విశాలాంధ్ర-పీలేరు: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా తలుపుల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ కి ఉత్తమ సేవా పురస్కారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నుండి మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ పీలేరు పట్టణ ప్రాంతీయ టి బి వైద్యాధికారిగా సమీప ఐదు పిహెచ్ సిల పరిధిలో క్షయ వ్యాధి నిర్మూలకు , చేసిన విశేష సేవలను గుర్తించి ఈ పురస్కారం అందుకున్నందుకు, పీలేరు టీ బి యూనిట్ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు పి హెచ్ సి తలుపుల వైద్యసిబ్బంది ఆనందం వ్యక్త పరిచారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర-కమలాపురం : స్థానిక గఫారియా దర్గా ఆవరణంలోని నిర్వహించిన ఇఫ్తార్ విందులో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పి .రవీరెడ్డి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతులు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అంతకుముందే ముఖ్య అతిథులు పూలచందర్లను దర్గాలకు సమర్పించారు. ప్రత్యేక ఫాతేహా నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ. వైస్ ప్రెసిడెంట్ ఇస్మాల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్. ఎన్‌సి పుల్లారెడ్డి. రాష్ట్ర ఉద్యాన సభ్యుడు ప్రసాద్ రెడ్డి పట్టణ కన్వీనర బాలగంగాధర్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి మొహమ్మద్ సాదిక్ నారద నగర కో-ఆపరేటర్ సభ్యుడు పైసల్ ఇర్ఫాన్ భాష మైనార్టీ నాయకులు జావిద్ హుస్సేన్ నూర్ ఇలాహి మాజీ జెడ్పిటిసి మస్తానయ్య పాచికలపాడు విజయేంద్ర రెడ్డి మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న. తదితరులు పాల్గొన్నారు.

బేస్ క్యాంపులను పరిశీలించిన ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ

విశాలాంధ్ర-కడప : సిద్దవటం మండలం అటవీ ప్రాంతంలోని రోల్లపోటు బేస్ క్యాంపును అలాగే పంచలింగాల వద్ద సీసీ కెమెరాలను ఆదివారం ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి సిసిఎఫ్ రామకృష్ణ డీఎఫ్ఓ నాగార్జున్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అలాగే అడవిలోని ఎర్రచందనం మొక్కలను పరిశీలించి అటవీ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధోటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు అటవీ సిబ్బంది దీపిక హైమావతి పాల్గొన్నారు.

సామాజిక సేవల కోసం ఐక్యంగా సాగుదాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజంలో పేద, బడుగు వర్గాలు ప్రకృతి వైపరీత్యాలకు గురైన ప్రజలకు సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్‌లోని అన్ని శాఖలు సమీప జిల్లా శాఖలతో కలిసి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ప్రాంతీయ సమావేశం ఆదివారం కడప నగరంలోని మానస ఇన్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన చిన్నపరెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యులంతా ఐక్యంగా ఒకేతాటిపై నిలిచి ప్రజలకు సేవలు అందించడంలో ముందుకు సాగాలని సూచించారు. లయన్స్ క్లబ్ జిల్లాశాఖ అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజులు మాట్లాడుతూ సభ్యులంతా సేవలు అందించే అం శంలో ఒకరినొకరు సహకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రామచంద్ర ప్రకాశ్‌రావు, నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన ఆర్.వెంకటేశ్వరరావు , గూడూరు వాసి పాస్ట్‌జోన్ చైర్మన్ పి.మురళీకృష్ణ నాయుడు రాయచోటికి చెందిన డాక్టర్ హరినాథరెడ్డి, పాస్ట్ క్యాబినెట్ సెక్రటరీ సుబ్రమణ్యం, రాయచోటి, రాజంపేట, ప్రొద్దుటూరు, పులివెందులతో పాటు స్థానిక లయన్స్ సభ్యులు పాల్గొని ఏప్రిల్ 14న నెల్లూరులో జరగనున్న లయన్స్ క్లబ్ ఎన్నికల్లో తప్పక పాల్గొనాలని నిర్ణయించారు.

బిసి లంటే బ్యాక్ బోన్ అని నిరూపించిన జగన్ ప్రభుత్వం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిందని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండలం ప్రకాష్ నగర్ కాలనీ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి బరుగు రెడ్డెన్న,సర్పంచ్ మోహన్,ఎంపిటిసి కాకులపల్లె రమణా రెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, ఎస్ టి కార్పొరేషన్ చైర్మన్ గుండా సురేంద్ర (సఖి) తదితర నాయకులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎం ఎంఎల్‌ఏ అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డి లకు ఫ్యాను గుర్తులకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రేగడికుంటపల్లె, చెంచురెడ్డి గారిపల్లె, ఊటుపాలెం ,నగరి, దాసరి వాండ్లపల్లె, మిన్నమరెడ్డి గారిపల్లె లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

శ్రీకాంత్ రెడ్డిని అక్కున చేర్చుకున్న ప్రకాష్ నగర్ కాలనీ దళితులు: ఇంటింటా కర్పూర హారతులు పట్టి,టెంకాయలుకొట్టి,పూలమాల లుతో ఆత్మీయ స్వాగతాలు లభించాయి. దళిత ప్రజలు, మహిళలు శ్రీకాంత్ రెడ్డి ని అక్కున చేర్చుకున్నారు.

జెడ్ హెచ్ డి సి భూముల సమస్యలను పరిష్కరించి దళితుల దశాబ్దాల కల నెరవేర్చారు...: సంబేపల్లె మండలంలోని ప్రకాష్ నగర్ కాలనీ దళితుల దశాబ్దాల కల ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో నెరవేరింది. ప్రకాష్ నగర్ కాలనీ లో 212మంది దళితుల లబ్దిదారులకు 217.74 ఎకరాల జెడ్ ఎస్ డి సి భూముల పట్టాలను పంపిణీ చేయించారు.యాభై సంవత్సరాల సమస్యను క్యాబినెట్ ఆమోదం చేయించి తమ భూములకు చట్టబద్రత కల్పించిన శ్రీకాంత్ రెడ్డి కి కృతజ్ఞతలుగా తాము ఓటు రూపంలో రుణం తీర్చుకుంటామని ప్రకాష్ నగర్ కాలనీ దళిత ప్రజలు స్పష్టం చేశారు.

దళితోద్దారకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్...: దళితోద్దారకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ప్రకాష్ నగర్ కాలనీ వాసులు స్పష్టం చేశారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దళితుల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితుల పక్షపాతి పేరొందారని ప్రకాష్ నగర్ కాలనీ వాసులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకుంటారని మాట్లాడి తమను అవమానించారని, ఇటీవల నారా లోకేష్ దళితులు ఏమి పీకుతారని మాట్లాడారని వారు గుర్తుచేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా హరిజన వాడల వాసులు శ్రీకాంత్ రెడ్డి కి స్పష్టం చేశారు.

పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం...: పేదల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిందని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. వై ఎస్ ఆర్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు , ఆటో వాలా లకు ఆర్థి సహాయం, బీసీ లకు చెందిన విద్యార్థుల తల్లులకు అమ్మఒడి తదితర పథకాల ద్వారా సింహభాగం బీసీ లు లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరుగుతోందన్నారు. 53 కార్పోరేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారితో పాటూ వార్డు మెంబర్ల వరకు బీసీ కుటుంబం జన సముద్రంలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల అనిరుద్ రెడ్డి,ఏపీ వేర్ హౌస్ డైరెక్టర్ రెడ్డి పద్మజ, బిసి సెల్ నియోజక కన్వీనర్ నాగరాజు యాదవ్, సర్పంచ్ అమరణాథా రెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండమర్ల రామచంద్ర నాయుడు, తేజ స్కూల్ విజయ్ కుమార్ రెడ్డి, ఆర్ ఎం పి మోహన్, లయన్ అశోక్ రెడ్డి, అమర నాథ రెడ్డి, జె సి బి ప్రతాప్ రెడ్డి ,రామాంజులు రెడ్డి, గోవిందురెడ్డి, కందూరి సురేంద్ర నాయుడు, సుధాకర్ నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్న బీజేపీని ఓడిద్దాం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పీలేరు:దేశంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ, దేశానికి అన్ని విధాలుగా ఆదాయం సమకూరుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక హక్కులను, కార్మిక చట్టాలను ధ్వంసం చేస్తున్న బిజెపిని దాని మిత్రపక్షాలను, పరోక్షంగా మద్దతిస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో కార్మిక వర్గం చిత్తుగా ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. ఆదివారం రాయచోటి ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు పట్టణ కార్యదర్శిల సమావేశం సలీం భాష అధ్యక్షతన జరిగిందిఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా మార్చివేసి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తోందన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని చెప్పారని 10 సంవత్సరాలు అయినప్పటికీ ఈ రెండు విషయాల గురించి ప్రధాని ప్రస్తావించడం లేదని విమర్శిం చారు. రైతాంగాన్ని మోడీ సర్కారు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుం దన్నారు.ఈ క్రమంలో కార్మికులు, కర్షకులు, ఐక్యంగా పోరాడాలని కోరారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై, దాడులు పెరిగాయన్నారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు ప్రోత్సహిస్తూ వారికి అనేక రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను వారికి ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు.త్వరలో జరగనున్న పార్లమెంట్ శాసనసభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు లెక్కకు మించి తప్పుడు వాగ్దానాలు ఇస్తున్నాయని తెలి పారు. దేశంలో సంపద సృష్టిస్తున్న 50 కోట్ల మంది కార్మికులను ఆదుకునే చర్యలకు కేంద్ర పూనుకుందని ఆరోపించారు. .రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని మోసం చేశారని విమర్శించారుఈ కార్యక్రమంలో సలీం భాష, వేణు గోపాల్ రెడ్డి, దేవా, నాగేశ్వరి, సికిందర్, తిరుమల తదితరులుపాల్గొన్నారు.

విందులో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆదివారం మధ్యాహ్నం అబ్బవరం గ్రామం, నక్కవాండ్ల పల్లిలో గంగమ్మ జాతర సందర్భంగా ఇచ్చిన విందులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా పలువురు నాయ కులతో కలిసి పలు విషయాలపై చర్చించారు.

సేవే లక్ష్యంగా పని చేస్తున్న 'మానవత'

విశాలాంధ్ర-రాయచోటి: కుల,మత బేధాభిప్రాయాలు లేకుండా సేవే లక్ష్యంగా కృషి చేస్తున్న సంస్థ మానవత సంస్థ అని కొనియాడారు. రాయచోటి బంగ్లా ఎస్ బి ఐ బ్రాంచ్ మేనజర్ ఫైరోజ్ ,నులివీడు ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులు గోవింద రెడ్డి.రాయచోటి చిత్తూరు రోడ్డు మార్గంలో విల్వపతి గార్డెన్ నందు మానవత అధ్యక్షులు చింతం రెడ్డి వెంకట్రామి రెడ్డి ,చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి అద్వర్యంలో నెలవారీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిదిలుగా బంగ్లా ఎస్ బి ఐ బ్రాంచ్ మేనజర్ ఫైరోజ్ ,నులివీడు ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులు గోవింద రెడ్డి లు హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పది మందికి మంచి చేయాలి ఆపదలో ఉన్న వారికీ తమ వంతు సహాయం చేయాలన్న ఒక దృడమైన సంకల్పంతో మానవత సంస్థను వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.ఎటువంటి కల్మషం లేకుండా రాయచోతిలో సేవలందిస్తున్న మానవత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముందు ముందు కుడా మానవత సంస్థకు ఆర్దికంగా బలోపేతం అయ్యేందుకు కానీ సేవలు చేసేందుకు గాని తమ సహాయ సహాయసహకారాలు అందించేందుకు సిద్దంగా ఉంటామని ఈ సందర్బంగా వారు తెలియజేశారు.మానవత సంస్థ సభ్యులు మాట్లాడుతు మానవత సంస్థ రాయచోటిలో ఏర్పాటు చేసినప్పటి నుండి కుడా దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. అదే విదంగా చదువుకునే విద్యార్థులకు ప్రోత్సహించడం తో పాటు అనారోగ్యం తో బాధపడుతున్న వారిని గుర్తించి వారికీ ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.అదే విదంగా పచ్చదనం పెంపొందించేలా మొక్కలను నాటడం వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవడం.ముఖ్య అతిదిలుగా హాజరైన వారిని మానవత కుటుంబ సభ్యులు సన్మానించి మనాప్త మేమెంటో లను అందజేశారు.చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించారు రాయచోటి పట్టణం యాన్ జి వో కాలానికి చెందిన వెంకట శశికర్.విరి తండ్రి సుబ్బయ్య అదే కాలనీలో టైలరింగ్ ద్వారా జీవనం సాగిస్తూ తన కొడుకు చవిస్తూ వచ్చారు. ఒక క్రమ శిక్షణ ,పట్టుదలతో చదివి తిరుపతి ఎస్వి మెడికల్ కాలేజ్ లో సీటు సాదించిన వెంకట్ శశికర్ తండ్రిని మానవత వారు సన్మానించి వారికీ 15 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటి సభ్యులు సహదేవ రెడ్డి ,జిల్లా కమిటి సభ్యులు బ్రహ్మ నంద రెడ్డి తులసి రెడ్డి ,కో చైర్మన్ షకీల్ ,జయ చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కొంతమంది వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. ఆ మేరకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆదివారం చక్రాయపేట, వేంపల్లి మండలాలకు చెందిన వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో ఫ్యాన్ వీడి సైకిలెక్కారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారందరినీ చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో ఎస్సీ జయరాం రెడ్డి ఆయన అనుచర గణం, అలాగే చక్రాయపేట మండలంలోని మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ తన అనుచర గణం వున్నారు.మీమనం అధికారం చేపట్టగానే మీ ప్రాంతాలను మంచి అభివృద్ధి పరిచే విధంగా యువత అందరికీ ఉపాధి కల్పన కోసం కొన్ని ఫ్యాక్టరీలను కూడా అక్కడ ఏర్పాటు చేస్తానని చంద్రబాబు హామీనిచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడును శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎం డి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు అన్నా రెడ్డిబాలసామి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి, ఎల్వీఆర్ భాస్కర్ రెడ్డి, ఏంరెడ్డి కృష్ణారెడ్డి, గోటూరు నాగభూషణమ్, రామాంజనేయరెడ్డి చంటి,మహబూబ్ షరీఫ్ పివి రమణ, రామ సుబ్బారెడ్డి,తుపాకుల చంద్ర, ఎల్లయ్య, పురుషోత్తం రెడ్డి, వెంకటేష్ యాసిన్ తదితరులు ఉన్నారు.

పెండ్లిమర్రి కాంగ్రెస్ మండల కన్వీనరుగా మహబూబ్‌బాషా

విశాలాంధ్ర- వేంపల్లె: వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి కాంగ్రెస్‌పార్టీ మండల కన్వీనరుగా మహబూబ్‌బాషా నియమితులయ్యా రు. ఆ మేరకు ఆయన నియామక పత్రాలను ఆదివారం వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కాంగ్రెస్‌లో కష్టపడే వారికి సముచితస్థానం ఉంటుందని తులసిరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం మహబూబ్‌బాషా మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. అందరినీ కలుపుకుని కాంగ్రెస్ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పీసీసీ చీఫ్ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, డిసిసి ప్రెసిడెంటు గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్‌అహ్మద్‌బాషా, సహచర నాయకులు చీకటి చార్లెస్, గోగుల రమేష్, నరసింహారెడ్డి, సుబ్రమణ్యం, నామా వినయ్, కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, శివ, బ్రహ్మం తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం : 2024- 25 విద్య సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో మొదటి ఇంటర్మీడియట్ ప్రవేశములో చేరు విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ఎండి అఫ్రోజ్ బేగం అన్నారు. ఈ కళాశాలలో మొదటి ఇంటర్మీడియట్ లో ఎంపీసీ బైపీసీ సిఇసి ఎంఈసి కోర్సుల్లో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు ఉచితంగా ఎలాంటి ఫీజులు లేకుండా ఆంగ్ల మధ్యమంలో విద్యా బోధన అందిస్తామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

టీడీపీతోనే సుపరిపాలన

13, 14వార్డులలో టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ విజయం సాధించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన సాధ్యమవుతుందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సతీమణి జ్యోతి, సోదరి ప్రశాంతి, తల్లి సరస్వతమ్మ పేర్కొన్నారు. ఆదివారం వీరు ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని 13, 14 వార్డులలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలతో చేకూరు ప్రయోజనాలను వివరించడంతో పాటు భూపేష్ విజయా నికి ప్రతి ఒక్కరు తమవంతు సాయం అందించాలని అభ్యర్థించారు. టీడీపీ అధికారంలోకి రాగానే 18ఏళ్లు పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500లు చొప్పున ఏడాదికి రూ.18వేలు, తల్లికి వందనం ద్వారా పాఠశాలలకు వెళ్లే విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు కుటుంబంలో ఎంత మంది పిల్లలు బడికి వెళితే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుం దని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. మహిళల కోసం అనేక పథకాలు పొందుపరిచారని వారు వివరించారు. నియోజకవర్గంలో భూపేష్ విజయంతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ద్వారా పేద, బడుగు, బలహీనవర్గాలకు మేలు జరగడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, ఆయా వార్డుల నాయకులు సూరి, రామసుబ్బయ్య, గంగ రాజు, వెంకటేష్, సాంబ, మహేంద్ర, కిశోర్, రమేష్, ప్రేమ్ చంద్, సంజీవరెడ్డి, రవికుమార్, నాగరాజు, దస్తగిరి, కొండ య్య, కృష్ణయ్యతో పాటు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయా వార్డులలో వీరికి ప్రతి ఇంటి వద్ద మహిళలు తిలకం దిద్ది సాదరస్వాగతం పలికారు.

32వ వార్డులో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విస్తృతం గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనకు జగన్ పాలనకు ప్రజలు బేరీజు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇల్లు లబ్ది పొంది ఉంటే తిరిగి జగన్‌మోహన్ రెడ్డికే అధికారా న్ని అప్పజెప్పాలని కోరారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయని అన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. ఈ ప్రచారంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ మాజీ కౌన్సిలర్ టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలి టీ 15 వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ చెంచురామ య్య మరియు మైదుకూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ వైసీపీ నాయకులు బి పి వెంకట రమణారెడ్డి మరియు వారి అనుచర వర్గం ఎన్డీఏ కూటమి మైదుకూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో ప్రొద్దుటూరు కార్యాలయంలో టిడిపిలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, కటారి కృష్ణ, బీపీ సుధాకర్ రెడ్డి, బివిఎన్ శ్రీనివాసులు, పుట్టా ప్రభాకర్, ధనపాల రవి, సుబ్బారెడ్డి, ముడియం ప్రసాదు, టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపి, ఎమ్మెల్యేలను గెలిపిద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : త్వరలో జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులును గెలిపించి అభివృద్ధి కీ సహకరించాలని వైసిపి వార్డు ఇంఛార్జి మొగల్ ఫారూఖ్,4 వ ఎంపిటిసి షేక్ షాహినా, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మహమ్మద్, షేక్ జాబీర్,మహిళలు కోరారు.ఆదివారం ఎమ్మెల్యే అధ్వర్యం లో జగడంపల్లి 84 బూత్ పరిధిలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి కరపత్రాలను అందజేసి వైసిపి ప్రభుత్వం అందించిన పథకాల గురించి స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.

నేడు గ్రామోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: : రాజంపేటలో సోమవారం అయ్యప్ప స్వామికి ఆరట్టు పూజా మహోత్సవం, అతిరాలలో బహుద నదిలో చక్రస్నానం జరుగుతుందని అయ్యప్ప భక్త సమాజం ఒక ప్రకటనలో పేర్కొంది. జాతీయ రహదారిలోని అయ్యప్ప ఆలయం నుంచి ఉదయం 9 గంటలకు గ్రామోత్సవం ప్రారంభమై పాత బస్టాండ్ మీదుగా అతిరాల మడుగు వరకు జరుగుతుందని తెలిపారు. అతిరాలలో స్నానం స్వామికి స్నానం అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారు. శబరిమలలో కూడా ఇదేవిధంగా పంబకు అయ్యప్ప స్వామిని ఊరేగింపుగా తీసుకువచ్చి పూజ నిర్వహిస్తారు. రాజంపేటలో కూడా ఆరట్టు పూజ నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఈ గ్రామోత్సవానికి తరలివచ్చి జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

సత్ఫలితాలిస్తున్న బిందు, తుంపర సేద్యాలు

విశాలాంధ్ర-తొండూరు: నేటి వ్యవసాయరంగంలో బిందు, తుంపర సేద్యాలు సత్ఫలితాను అందిస్తున్నాయి. బావులు, గొట్టపు బోర్ల ద్వారా వ్యవసాయం సాగించిన రైతులు నేడు బిందు, తుంపర సేద్యాలను అలవాటు చేసుకున్నారు. పూర్తిగా యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు రైతు వాటిపైనే మక్కువ చూపుతున్నారు. కాల గమనంలో వ్యవసాయంలో మార్పులు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో తుంపర సేద్యం మెట్ట రైతుకు లాభం చేకూర్చోంది. నేటి పరిస్థితుల్లో రైతులందరూ తుంపర సేద్యం వైపే మొగ్గు చూపుతున్నారు. నేటి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పోకడలను రైతులు అనుకరిస్తున్నారు. వ్యవసాయం చేయడం, శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించాలనే లక్ష్యంతో రైతులు ముందుకు వెళుతున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు సూక్ష్మ తుంపర, బిందు సేద్యం ఎంతో దోహదపడుతోంది. సాగునీటి ఎద్దడి ఉండే ప్రాంతాల్లో బిందు, తుంపర సేద్యం వైపు రైతులు మక్కువ చూపుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం ద్వారా రైతులు అధిక లాభాలను ఆర్జించే అవకాశం ఉంది. రైతులను సేద్యం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం కూడా రైతులు అందించి అందుకు సంబంధించిన పరికరాలను అందజేస్తోంది ఆరుతడి పంటలైన వేరుశనగ, బుడ్డ శనగ, మొక్కజొన్న, కందులు పెసర పత్తి కూరగాయలు ఆకు కూర పంటలను తుంపర సేద్యం ద్వారా విరివిగా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. డ్రిప్ విధానంలో తలలోని ప్రతి సాలుకు సన్నని పైపు అమర్చి ఒక్కో చుక్క నీరు మొక్క మొదలులో వదిలేలా చేయడం. పింకర్ల విధానంలో పెద్ద పైపులు వేసి నీటిని విరజిమ్ము పంటకు నీరు అందించడం వంటి విషయాలు మనం కళ్లారా చూస్తున్నాం. ఇదిలా ఉండగా ఇప్పుడు బావులను ఉపయోగించి పంటలను సాగు చేసుకునేవారు. కాలక్రమేనా కాల గమనంలో వ్యవసాయ రంగానికి సంబంధించి విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయి. పూర్తి యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు రైతును ఆధునిక పోకడల వైపు దృష్టి సారించేలా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగమే బిందు తుంపర సేద్యాలు అమలులోకి వచ్చాయని చెప్పవచ్చు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎంతో తోడ్పాటును అందించిన బావులు చాలావరకు కనుమ రుగయ్యాయని చెప్పవచ్చు. తుంపర సేద్యం లో భాగంగా స్ప్రింకర్లను ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు ఖర్చు కూడా తక్కువే అని చెప్పవచ్చు. ఎకరం భూమిలో పంట సాగు కోసం ప్రింకర్ల పైపులు కొనుగోలు చేసేందుకు సుమారు ఐదువేల రూపాయల ఖర్చు వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు పైపుల సైజులను బట్టి ఖర్చులోనూ తేడా ఉంటుందని రైతులు తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన స్ప్రింగ్ కార్ల పైపులు హెడ్ వాల్వులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటే ఎక్కువ రోజులు అవాంతరం లేకుండా పంటలకు అందించవచ్చని రైతులు చెబుతున్నారు. మొత్తం మీద ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లవత్మకమైన మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో సేద్యం మెట్ట రైతుకు లాభం అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.